# External Affairs Minister's meeting with Foreign Minister of Kingdom of Saudi Arabia

September 19, 2021

## కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రితో విదేశీ వ్యవహారాల మంత్రి సమావేశం

సెప్టెంబర్ 19, 2021

1. భారత్‌లో పర్యటిస్తున్న కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి గౌరవనీయ ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్‌తో విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ నేడు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సమావేశమయ్యారు. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి జరిగిన తర్వాత భారత్‌కు సౌదీ అరేబియా నుంచి ఇది మొట్టమొదటి మంత్రుల స్థాయి పర్యటన కావడం గమనార్హం. ఇరువురు మంత్రులు తమ ద్వైపాక్షిక సంబంధాలు అలాగే పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలన్నింటినీ చర్చించారు.

2. 2019 అక్టోబర్‌లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సౌదీ అరేబియాలో జరిపిన పర్యటన సందర్భంగా ఇరు పక్షాల మధ్య కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య కౌన్సిల్ ఒప్పందం అమలును ఇరువురు మంత్రులు సమీక్షించారు. ఈ ఒప్పందం కింద జరిగిన సమావేశాలు అలాగే సాధించిన పురోగతి పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ, భద్రత, సాంస్కృతిక, దౌత్య సంబంధిత అంశాలు, ఆరోగ్య సంరక్షణ మరియు మానవ వనరుల విభాగాల్లో తమ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి చేపట్టాల్సిన మరిన్ని చర్యలపై ఇరు పక్షాలు చర్చించాయి.

3. ఆఫ్ఘనిస్థాన్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలు అలాగే ప్రాంతీయ అంశాలపై ఇరువురు మంత్రులు అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి (యూఎన్), జీ-20 అలాగే జీసీసీ వంటి బహుళపక్ష వేదికల్లో ద్వైపాక్షిక సహకారం గురించి కూడా వారు చర్చించారు. కోవిడ్-19 మహమ్మారి పరిస్థితుల్లో సైతం గతేడాది జీ-20 అధ్యక్షతను విజయవంతంగా నిర్వహించినందుకు సౌదీ అరేబియాను ఈఏఎం అభినందించారు.

4. కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారతీయ పౌరులకు తోడ్పాటును అందించినందుకు సౌదీ అరేబియాను ఈఏఎం కొనియాడారు అలాగే భారత్ నుంచి ప్రయాణాలపై నియంత్రణలను మరింత సడలించాల్సిందిగా సౌదీ అరేబియాను కోరారు.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 19, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.